జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 18 డిసెంబర్ 2025 పేజీలు : 14

2 లో..



సాగర్ సందర్శన పర్యాటకులు

## శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)

పురపాలక కేంద్రంలోని గురు స్వామి కీర్తి సంజీవ ఆధ్వర్యంలో 14 మంది అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు స్వాములకు పుష్పహారాలు వేసి ఘనంగా వీడ్కోలు పలికారు. అయ్యప్ప నామస్మరణతో పరిసర ప్రాంతం భక్తి శ్రద్ధలతో మార్మోగింది. ఈ యాత్రలో చాటి శ్రీనాథ్ చారి, చింతల శ్రవణ్, శ్రీకాంత్, రాజు, మధు, మహేష్, రుత్విక్, మణిదీప్ పాల్గొన్నారు.



## అందరూ త్వరగా ఓటు వేయాలి



144 సెక్షన్ అమలులో ఉంటుంది
ఎలక్షన్ ప్రశాంతగా జరగాలి
కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

పాలకవీడు, డిశంబర్17(ప్రజా జ్యోతి):

పాలకవీడు మండలంలోమూడో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఓటర్లు అందరూ త్వరగా ఓటేయాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.పాలకీడు మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ ఎస్ ,కోమటికుంట, కల్మెట్ తండా, గుండ్లపాడు, రాఘవాపురం ఎంపిపిస్ లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను బుధవారం ఆయన పరిశీలించి సందర్శకుల ఫారం లో ఆయన



వివరాలు నమోదు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూడో విడత కింద జరిగే పంచాయతీ ఎన్నికలు 124 గ్రామపంచాయతీసర్పంచ్ లకు, 1061 వార్డు సభ్యుల ఎన్నిక కొరకు 1176 పోలింగ్ కేంద్రాలలో ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ ప్రారంభమైందని ఉదయం 11 గంటల వరకు జిల్లాలో 60.13 % పోలింగ్ నమోదయిందని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో నిషేధిత ఆంక్షలు అమలులో ఉంటాయని, ఓటు వేసిన వారు అలాగే వాహనాలు పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉండకుండా చూసుకోవాలని పోలీసులకు కలెక్టర్ సూచించారు. పోలింగ్ మధ్యాహ్నం 1:00 కు పూర్తవుతుందని అప్పటికే ఎవరైనా పోలింగ్ కేంద్రం ప్రాంగణంలో క్యూ లైన్ లో నిల్చోని ఉంటే వారికి టోకెన్ జారీ చేసి ఓటేయుటకు అవకాశం కల్పించడం జరుగుతుందని సహకరించాలని కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన మూడో విడత పంచాయతీ ఎన్నికలు

### జిల్లాలో 89.25శాతం పోలింగ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి.మూడో విడతలో భాగంగా జిల్లాలోని ఏడు మండలాలలో జరిగిన ఎన్నికల్లో 89.25 శాతం పోలింగ్ నమోదైంది.జిల్లాలో మూడో విడతలో 146 గ్రామ పంచాయతీ సర్పంచ్,1318 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.ఇందులో 22 సర్పంచులు,257 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 124 సర్పంచ ులు,1061 వార్డు సభ్యుల స్థానాలకు 1176 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికలు నిర్వహించారు.జిల్లాలో ఉదయం 9 గంటల వరకు 24.83శాతం, 11 గంటల వరకు 60.13 శాతం, ఒంటి గంట వరకు 86.19 శాతం



నమోదు అయింది.పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి వరకు నిర్వహించారు.ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించారు .ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు.జిల్లాలో మొత్తంగా 89.25 శాతం పోలింగ్ నమోదు అయింది.సూర్యాపేట జిల్లాలో మూడో విడతలో భాగంగా ఎన్నికలు జరిగిన చింతలపాలెం మండలంలో...మిగతా 2లో

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రారంభమైన ధనుర్మాస వేడుకలు ప్రారంభం

యాదగిరిగుట్ట డిసెంబర్17(ప్రజా జ్యోతి):

భక్తుల కొంగు బంగారం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం ధనుర్మాస వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం నుంచి జనవరి 14వ తేదీ వరకు ఈ వేడుకలను నిర్వహించనున్నారు. గోదాదేవి అమ్మవారు శ్రీరంగనాథుని కొలుస్తూ నెల రోజులపాటు నిర్వహించే పాశుర పఠనాలను ఆలయఅర్చకులు, పారాయణీకులు ప్రత్యేకంగా జరిపిస్తారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం 4.30 నుంచి 5 గంటల వరకు శ్రీస్వామి వారి ఆలయ ముఖ మండపంపై ఉత్తర భాగంలోని





హాల్లో గోదాదేవి అమ్మవారిని వేంచేపు చేసి తిరుప్పావై కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతోపాటు మార్గళి నివేదన వంటి వేడుకలు జరుగనున్నాయి. ధనుర్మాసాన్నిపురస్కరించుకొని ఆలయ నిత్య కైంకర్యాల సమయాల్లో మార్పులు చేశారు. మంగళవారం నుంచి వచ్చే నెల 14 నుంచి వరకు వేకువజామున 3.30 గంటలకు బిలయాన్ని తెరిచి స్వామివారిని మేల్కొలిపి సుప్రభాతం నిర్వహిస్తారు. అనంతరం 4 గంటల నుంచి 4.30 గంటల వరకు తిరువారాధన, 4.30 నుంచి 5 గంటల వరకు తిరుప్పావై సేవాకాలం జరిపిస్తారు. 5 నుంచి 6 గంటల వరకు నివేదన,

# సాగర్ సందర్శన పర్యాటకులు

## కనీస సౌకర్యాలు కల్పించండి మంచినీరు,మరుగుదొడ్లు లేక సందర్శకుల అవస్థలు

నాగార్జునసాగర్ డిసెంబర్ 17 ప్రజా జ్యోత

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నాగార్జునసాగర్ కు సంవత్సరం పొడవునా దేశ విదేశీ పర్యాటకులు వస్తూనే ఉంటారు పర్యటన అభివృద్ధి సంస్థకు ఆదాయం ఫుల్ గానే ఉంటుంది ఈ ప్రాంతానికి సందర్శనకు వచ్చే సామాన్య పర్యాటకు మాత్రమే కనీస సౌకర్యాలు కరువుతున్నాయని వాపోతున్నారు పేరు గొప్ప ఊరు దిబ్బ సామెత లాగా ప్రపంచ పర్యాట కేంద్రమైనప్పటికీ ఇక్కడికి వచ్చే సామాన్య పర్యాటకులను మాత్రం పట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు,సంవత్సరంలో డాం గేట్లు తెరిచినప్పుడు,నాగార్జునసాగర్ జలాశయం పూర్తిస్థాయిలో నిండినప్పుడు సెలవు దినాలలో పర్యాటకులు నాగర్జున సాగర్ సందర్శనకు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు.పర్యాటకులకు తాగునీటి సదుపాయం మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు,ఏడాది జులై నెల నుంచి నవంబర్ వరకు ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగడంతో కృష్ణమ్మ అద్భుత జలకలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో సాగర్ కు తరలి వస్తుంటారు,కానీ ఇక్కడ మాత్రం హిల్ కాలనీ నుంచి పైలాన్ కాలనీ ప్రాజెక్ట్ వరకు పర్యాటకులకు కనీసం మంచినీటి వసతి కూడా ఇక్కడ ఏర్పాటు చేయకపోవడం గమనార్హం,ప్రకృతి అందాలను చూడటానికి వచ్చే సందర్శకులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమ య్యారు,సాగర్ డ్యామ్ పరిసరాల్లో ఎక్కడా ప్రభుత్వ తాగునీటి కేంద్రాలు లేవు పర్యాటకులు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ షాపుల్లో భారీ ధరలకు వాటర్ బాటిళ్లు కొనుగోలు చేస్తున్నారు.సాగర్ పర్యాటక ప్రాంతాల్లో మరుగుదొడ్లు లేక ముఖ్యంగా మహిళలు వృద్ధులు అత్యవసర సమయాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు,పర్యాటకులు భారీగా వస్తున్నా,వారి కనీస అవసరాలైన తాగునీరు,పారిశుద్ధ్యాన్ని పర్యాటక శాఖ పట్టించుకోవడం లేదని పర్యాటకులు మండిపడుతున్నారు,ఇకనైనా పర్యాటక ప్రాంతాల్లో తక్షణమే తాగునీటి అవసరాలకు మంచినీటి సదుపాయం,మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని పర్యాటకులు డిమాండ్ చేస్తున్నారు.అధికారులు స్పందించి సౌకర్యాలు మెరుగుపరచకపోతే పర్యాటక కళ తప్పుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### త్రాగునీటి సదుపాయం ఏర్పాటు చేయండి

### స్థానిక నాయకులు జంగన్న

నాగార్జునసాగర్ కు పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు వారికి తాగునీటి సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారు,బుద్ధ వనం నుంచి నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి వరకు పర్యాటకులు ద్విచక్ర వాహనం బాటసారలు నిత్యం ఈ ప్రాంతాల్లో వెళుతూ ఉంటారు, వారికి కనీసం నీటి సదుపాయం లేక ఇబ్బందులు పడుతుంటారు, పర్యాటకులను దృష్టిలో ఉంచుకొని సాగర్ దారి మార్గంలో అక్కడక్కడ మంచినీటి ట్యాంకులను ఏర్పాటు చేసి తద్వారా తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

### జటావత్ కృష్ణ స్థానిక ఫోటోగ్రాఫర్స్ నాయకులు

నాగార్జునసాగర్ ప్రపంచ పర్యాటక కేంద్రం కావడంతో అందాలను వీక్షించడానికి పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తుంటారు, బుద్ధవనం నుంచి నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి వరకు పబ్లిక్ టాయిలెట్స్ సదుపాయం లేక మహిళలు వృద్ధులు చిన్నారులు అనేక ఇబ్బందులు పడుతుంటారు, పర్యాటకులను దృష్టిలో ఉంచుకొని పర్యాటక ప్రదేశాలలో పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చెయ్యాలి.

# ప్రశాంతంగా ముగిసిన మూడో విడత పంచాయతీ ఎన్నికలు



(మొదటి పేజీ తరువాయి)

90.99 శాతం, గరిడేపల్లి మండలంలో 88.84 శాతం, హుజూర్ నగర్ మండలంలో 90.78శాతం, మఠంపల్లి మండలంలో 89.91శాతం, మేళ్లచెరువు మండలంలో 86.59శాతం, నేరేడుచర్ల మండలంలో 88.10శాతం, పాలకీడు మండలంలో 90.27 శాతం పోలింగ్ నమోదైంది.మూడో విడత ఎన్నికలు జరిగిన మొత్తం ఏడు మండలాలలో మొత్తం 192617 మంది ఓటర్లలో 171903 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో పురుషులు 83390,మహిళలు 88507,ఇతరులు ఆరుగురు ఉన్నారు.పోలింగ్ ప్రక్రియ ప్రశాంతం గా ముగిసేలా పోలీసులు పట్టిష్టమైన చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటేయడానికి పట్టణాలు,నగరాల నుంచి ప్రజలు పల్లె బాట పట్టారు.పెద్ద ఎత్తున సొంతూళ్లకు తరలివచ్చారు.మొత్తం మూడు దశల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ కె.నరసింహ ఎన్నికలు జరిగిన మండలాల్లోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

# బొల్లారం సర్పంచ్ గా వెల్గపూరి రాంబాబు రావు విజయం





చందూరు డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)

మూడో విడత ఎన్నికల లో భాగంగా గుర్రంపోడు మండలం బొల్లారం పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెల్లపూరి రాంబాబు రావు 16 ఓట్లతో విజయం సాధించాడు. గ్రామంలో మొత్తం 800 పైచిలుకు ఓట్లకు గాను 765 ఓట్లు పోలయ్యాయి.



# మోత్కూరు మండలం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ విజేతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు

మోత్కూర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించడం అత్యంత ఆనందకరం. గ్రామీణ ప్రజల నమ్మకం, కాంగ్రెస్ పార్టీ విధానాలపై ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనం. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు,

1. మునుకుంట్ల నీలకంఠం %-% సదర్శాపురం
2. బీసు వెంకటయ్య %-% అనాజిపురం
3. పైళ్ల నర్సిరెడ్డి %-% ముసిపట్ల
4. కర్నే జ్యోతి %-% దాచారం
5. బందు రమా %-% పాటిమట్ల
6. గుండు యాదగిరి %-% దత్తప్పగూడెం
7. జిట్ట సైదులు %-% పొడిచేడు

గ్రామ ప్రజలు ఇచ్చిన ఈ ఘనమైన తీర్పు కాంగ్రెస్ పార్టీకి లభించిన విశాల ప్రజాదరణకు ప్రతీక. ప్రజాసేవే లక్ష్యంగా, సమగ్ర గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్క సర్పంచ్ ముందుండాలని ఆకాంక్షిస్తున్నాము. గ్రామాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ, రైతులు%-%కార్మికులు%-%యువత%-%మహిళల సంక్షేమం, సామాజిక న్యాయం దిశగా కాంగ్రెస్ పార్టీ తరపున నిరంతరంగా కృషి చేస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నాము. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని కోరుకుంటున్నాము. ఈ విజయాలు మోత్కూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింత పటిష్టం చేశాయని స్పష్టం చేస్తూ, మరోసారి సర్పంచ్ విజేతలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. అని గుండగొని రామచంద్రు గౌడ్
పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, అన్నారు.



# స్వర్గీయ బాణాల వెంకట రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం

**పేద వర్గాలకు, పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం**

**వాగ్దేవి విద్య సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి**



**కోదాడ టౌన్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలనే తపనతో, పేద వర్గాలకు ఎల్లప్పుడూ బాసటగా నిలబడిన స్వర్గీయ బాణాల వెంకటరెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అన్నారు. వెంకట రెడ్డి ఎనిమిదవ వర్ధంతిని రేస్ ఐఐటి, , రేస్ రెసిడెన్షియల్ బాలికల మరియు, వాగ్దేవి ఇంటర్ కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట రెడ్డి సతీమణి విద్యాసంస్థల చైర్మన్ వసంత వెంకటరెడ్డి, కుమార్తె డాక్టర్ బాణాల స్వేచ్ఛతో కలిసి పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు.వెంకట రెడ్డి లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ జిల్లా మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కారింగుల అంజన్ గౌడ్ మాట్లాడుతూ....ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి తన ప్రజ్ఞ పాటవాలతో విద్యాసంస్థలను స్థాపించి తక్కువ ఫీజు తో ఎందరో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి జీవితాలకు ఉన్నత బాటలు ఏర్పరచిన గొప్ప విద్యావేత్త అన్నారు. .మారుమూల ప్రాంతాలకు కూడా విద్య వ్యవస్థను పటిష్టం చేయగలిగితే, అనేక మందికి విద్యను నేర్పించగలిగితే తాను అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని విద్యా వ్యవస్థలపై తన మార్గాన్ని మళ్ళించాడు. విద్యా వ్యవస్థలను స్థాపించి తక్కువ ఫీజులను ఆర్జించి, అనేక వందలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించారూ,తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుతున్న క్రమంలో అనుకోని మృత్యువు ఆయనను కబలించింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఉయ్యాల నరసయ్య, డాక్టర్ సురేష్, నరసింహారావు, సిరికొండ శ్రీనివాస్, మధు, శివ శంకర్, లక్ష్మయ్య, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు మార్చడం అవివేకం

**చింతకుంట్ల వెంకన్న: వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**

**తుంగతుర్తి, డిసెంబర్ 17,(ప్రజా జ్యోతి):**

యుపీ ఏ వన్ ప్రభుత్వం హాయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజల కోసం తీసుకొచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చాలని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా సత్యాగ్రహం అహింస పద్ధతులతో బ్రిటీష్ వారితో పోరాడి దేశానికి స్వతంత్రం తెచ్చిన మహనీయుని పేరును తొలగించడం నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి తగదని అన్నారు.స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకుండా బ్రిటిష్ వారికి తొత్తులుగా వ్యవహరించిన చరిత్ర బిజెపి మాతృసంస్థ అయినా



ఆర్ఎస్ఎస్ కు ఉందన్నారు.కానీ దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీని పేరు లేకుండా చేయాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందన్నారు. మతం ద్వారా ప్రజల మధ్యన వైశ్యమ్యాలు రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచనలను విరమించుకొని జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మాగాంధీ పేరును యధావిధిగా అమలు చేయాలని కోరారు.

# ఎర్రజెండా నాయకునికి నేతల నివాళులు





**తుంగతుర్తి, డిసెంబర్ 17,(ప్రజా జ్యోతి):**

కమ్యూనిస్టు ఉద్యమానికి జీవితాంతం అంకితమై, పేదల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎర్రజెండా నాయకుని మృతి పట్ల పలువురు నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి కామ్రేడ్ మూరగుండ్ల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థివదేహానికి మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం,తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ బుధవారం ఆయన నివాసంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...కార్మికులు, రైతులు, పేదల సమస్యలపై నిరంతరం పోరాడిన నిజమైన ప్రజా యోధుడని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ఆయన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీసాల వెంకన్న ఇటీవల మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## తీర్మలాపురంలో బిఆర్ఎస్ అభ్యర్థి ఘనవిజయం

**గ్రామాభివృద్ధే లక్ష్యంగాపనిచేస్తా: సర్పంచి కిషన్ రావు**



చింతపల్లి డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)నల్గొండ జిల్లాలోని మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలు రసవత్తరంగా మారింది.కొన్ని పంచాయతీలో అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్లు లెక్కింపు సాగింది.చింతపల్లి మండలం తీర్మలాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఉజ్జిని కిషన్ రావు ఘనవిజయం సాధించారు.దింతో గ్రామంలోని పండగ వాతావరణం నెలకొంది.కిషన్ రావు సర్పంచిగా విజయం సాధించడంతో యువకుల్లో కొత్తఉత్సాహం కనపడింది.తీర్మలాపురం గ్రామంలో ధర్మమే గెలిచిందంటు యువకులు నినాదాలతో గ్రామం మారుమ్రోగింది.తన విజయానికి ప్రధానపాత్ర పోషించిన ఓటర్ మహాశ్రేయులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తుల నమ్మకం వోమ్ముకాకుండా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజాసేవ చేస్తానని తెలిపారు.

## న్యాయవాదుల సంక్షేమానికి ఐఏఎల్ కృషి

**ఐ ఏ ఎల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

**కోదాడ టౌన్,డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**



న్యాయవాదుల సంక్షేమానికి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లయర్స్ కృషి చేస్తుందని ఆ సంఘ కేంద్ర కమిటీ సభ్యుడు ఓరుగంటి నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల నరసింహారావులు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణం కోర్టు ఆవరణలో ఐఏఎల్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుతం న్యాయవాదులకు అందుతున్న నగదు రహిత వైద్య సేవలు 2 లక్షల నుంచి 5 లక్షల వరకు పెంచి కుటుంబ సభ్యులందరికీ వర్తింపజేయాలని, మరణించిన న్యాయవాది కుటుంబానికి ప్రభుత్వం అందించే 10 లక్షల రూపాయల సహాయాన్ని 20 లక్షల రూపాయలకు పెంచడంతోపాటు సీనియర్ న్యాయవాదులకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ ను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శరత్ బాబు, హనుమంతరావు, చలం, శ్రీధర్, కెవి, నవీన్, దావీద్, మురళి, బాలయ్య, నాగరాజు, మంద వెంకటేశ్వర్లు, కోదండపాణి, ఏజిపి సంపేట సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తొగర్రాయి గ్రామానికి ఉప సర్పంచ్ గా అమెరబోయిన ఉమామహేశ్వరి శ్రీనివాస్ యాదవ్

కోదాడ టౌన్,డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):

కోదాడ మండల పరిధి లోని తొగర్రాయి గ్రామంలో మొత్తం 12 వార్డులకు 7 వార్డులు బిఆర్ఎస్ సొంతం చేసుకోగా 5 వ వార్డ్ సభ్యురాలుగా విజయం సాధించిన అమెరబోయిన ఉమామహేశ్వరి శ్రీనివాస్ యాదవ్ గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికయింది. ఈ సందర్భంగా పలువురు ఆమెను బుధవారం అభినందించారు. తదుపరి ఆమె మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి ఉప సర్పంచ్ గా ఎన్నుకునేందుకు సహకరించిన గ్రామస్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంగల లక్ష్మీనారాయణ (మాజీ సర్పంచ్) , బాలేబోయిన వేలాద్రి ,గాయం శ్రీనివాస్ రెడ్డి , పూసపాటి రామారావు, గ్రామ పెద్దలు వార్డు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ముత్తవరపు సురేష్ కుమారి కుటుంబం హ్యాట్రిక్‌తో విజయం

## కాపుగల్లు గ్రామ ఉపసర్పంచ్ గా ముత్తవరపు సురేష్ కుమారి



కోదాడ టౌన్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ముత్తవరపు సురేష్ కుమారి కుటుంబం మరోసారి ఘన విజయం సాధించారు. వరుసగా మూడోసారి ప్రజల మద్దతుతో హ్యాట్రిక్ విజయం నమోదు చేస్తూ 9వ వార్డు మెంబర్ స్థానాన్ని కైవసం చేసుకుని ఉపసర్పంచ్ గా ఎన్నికైనారు. గత రెండు పర్యాయాలుగా ముత్తవరపు సురేష్ కుమారి కుమారుడు ముత్తవరపు మురళి వార్డు మెంబర్ గా గెలుపొందారు.గ్రామాభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తమ లక్ష్యమని ముత్తవరపు సురేష్ కుమారి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజల తరపున పోరాడతామని ఆమె పేర్కొన్నారు. గతంలోనూ కుటుంబ సభ్యులు ప్రజాప్రతినిధులు గా పనిచేసి ప్రజల్లో మంచి పేరు సంపాదించారని గ్రామస్తులు వెల్లడించారు.ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి గ్రామస్థాయిలో మరింత బలం చేకూర్చిందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. ఫలితాలు వెలువడిన వెంటనే గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు, అభిమానులు ముత్తవరపు సురేష్ కుమారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరెగూడెం సర్పంచ్ గా దివ్య మకర జ్యోతి కార్తీక్

ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి



స్థానిక ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా బెదరబోయిన దివ్య మకర జ్యోతి కార్తీక్ గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో సమస్యలు రాకుండా చూసుకుంటానన్నారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# ముత్తిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ గా బుడిగ బాలరాజు

ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మూడో విడత స్థానిక ఎన్నికలు నిర్వహించగా మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా బుడిగ బాలరాజు గెలుపొందారు. సమీప ప్రత్యర్థి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపై 256 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పార్టీలకు అతీతంగా ఉండి గ్రామ సమస్యలను తీరుస్తామన్నారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు



# నేడు రాజాపేటలో ఉచిత వైద్య శిబిరం

రాజాపేట, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి) రాజాపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో మొలుగు హస్మా హెూమియోపతి మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఎక్కల దేవి ఉమేష్ కోరారు. బుధవారం రాజాపేట మండల కేంద్రంలో హస్మా హెూమియోపతి మెడికల్ కళాశాల విద్యార్థులు ఇంటింటి సర్వే నిర్వహించి మెడికల్ క్యాంపు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సర్వ రోగాలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వవిప్ ను బసంతపురం సర్పంచ్, పాలక వర్గం కలిసి సన్మానించారు.

రాజాపేట నవంబర్ 17 (ప్రజా జ్యోతి)రాజాపేట మండలం

బసంతాపురం గ్రామ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మెండు రత్నమాల ఆధ్వర్యంలో బుధవారం ఉప సర్పంచ్ గుల్లపల్లి రాజు, వార్డు సభ్యులు మెండు ఉపేందర్ రెడ్డి, వడ్లకొండ రాములమ్మ, వడ్లకొండ మాధవి, గంధమల్ల కవిత, ములకలపల్లి రమేష్ లు ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు అందరినీ అభినందించి పేరుపేరునా పలకరించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బసంతాపురం సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించినందుకు అందరికీ అభినందనలు తెలుపుతూ బసంతాపురం అభివృద్ధి కోసం అన్ని విధాల సహాయం చేయనున్నట్లు బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. బసంతాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం కు పూర్తిగా బాధ్యుడైన మెండు భాస్కర్ రెడ్డిని ఈసందర్భ%శీ%గా ప్రత్యేక అభినందించిన బీర్ల ఐలయ్య మిఠాయి తినిపించారు.



# ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధురాలు



గుండాల, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గుండాల మండలంలో ఓ వృద్ధురాలు పోలింగ్ కేంద్రానికి వచ్చి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధాప్యం ఉన్నప్పటికీ ఓటు వేసి ప్రజాస్వామ్యంపై ఉన్న బాధ్యతను చాటుకున్నారు. ఆమె ఇతరులకు ఆదర్శంగా నిలిచింది.

## రామారం గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్



గుండాల డిసెంబర్ 17(ప్రజా జ్యోతి):

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ రామారం గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని తెలిపారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, అభివృద్ధి కోరుకునే అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన ఆకాంక్షించారు.

## సీతారాంపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న హైకోర్టు అడ్వకేట్ ఎం.ఏ. రహీం

గుండాల, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):

గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో హైకోర్టు అడ్వకేట్ ఎం.ఏ. రహీం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది అని,ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు వేయాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సిబ్బంది తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు.గ్రామాభివృద్ధి కోసం అర్హులైన అభ్యర్థులను ఎన్నుకోవడంలో ఓటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.



# బియ్యం అందజేత



**ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో తొమ్మిదవ వార్డులో ఇటీవల చనిపోయిన కొవ్వూరు సత్తయ్య కుటుంబాన్ని బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత పరామర్శించి బుధవారం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏజస్, ఎగ్గిడి శ్రీశైలం, మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మల్లెల శ్రీకాంత్, అనిల్ ,సిద్ధులు ,శ్రీనివాస్ ,పాండు, సంపత్, లోకేష్ ,భాస్కర్ ,సాయినాథ్ పాల్గొన్నారు.

# ఇక్కుర్తి గ్రామ సర్పంచ్ గా చిరంజీవి



**ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**

స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందుల చిరంజీవి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ గ్రామంలో గెలవడానికి సహకరించిన ప్రతి ఒక్క ఓటరుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామ సమస్యలు అందరి సమక్షంలో తీరుస్తానాని తెలిపారు. ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉంటారని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా బండ అంజిరెడ్డి



నార్కట్ పల్లి, డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి ): గత 30 సంవత్సరాల నుండి తనదైన శైలిలో రాజకీయాలు రాణిస్తూ గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ గ్రామ ప్రజలు నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరచడంతో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై 29 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

## జయహో కాంగ్రెస్ సోమవరం గ్రామ సర్పంచ్ గా రహీముద్దీన్

**నేరేడుచర్ల డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామం సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రహీముద్దీన్ 79 ఓట్లతో గెలుపొందారు. ఈ సందర్భంగా రహీముద్దీన్ మాట్లాడుతూ ఒకటి నుండి పది వార్డు నెంబర్లు రావడం చాలా సంతోషంగా ఉందని గ్రామ ప్రజలంతా సహకరించారని గ్రామంలో గెలవడానికి సహకరించిన ప్రతి ఒక్క ఓటరుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామ సమస్యలు అందరి సమక్షంలో తీరుస్తానాని తెలిపారు. ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉంటారని హామీ ఇచ్చారు.



# సంస్థాన్ నారాయణపూర్ మండలంలో 92 శాతం పోలింగ్

**లింగంవారిగూడెం లో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దంపతులు**

**సంస్థాన్ నారాయణపురం లో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ దంపతులు**

**సంస్థాన్ నారాయణపురం,**

డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో బుధవారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో 92 శాతం ఓట్లు పోలయ్యాయి. మొత్తం 38,189 ఓట్లకు గాను 35, 302 ఓట్లు పోలయ్యాయి. అందులో 17758 మంది పురుషులు, 17544 మంది మహిళలు ఓట్లు వేశారు. అత్యధికంగా కడీల బావి తండాలో 98 శాతం ఓట్లు నమోదు కాగా, సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 89.5 శాతం ఓట్లు పోలయ్యాయి. మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. 26 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. సంస్థాన్





నారాయణపురం మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి ఓట్లు వేయగా, లింగం వారి గూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కుటుంబంతో కలిసి వచ్చి ఓట్లు వేశారు.

# బిక్యతండ గ్రామ సర్పంచిగా అలావత్ స్వామి గెలుపు.....



**మోతె డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):**

మోతె మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో ఏడు గ్రామపంచాయతీలో ఏకగ్రీవం ఎన్నిక గాక మిగిలిన 22 గ్రామపంచాయతీలకు ఈనెల 14వ తారీకు ఎన్నిక జరగడంతో బీక్య తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి అలవత్ స్వామి నాయక్ సమీప ప్రత్యర్థి పై 37 ఓట్ల తేడాతో బీక్యతండా గ్రామ ప్రజలు పట్టం కట్టారు. ఎమ్మెల్యే పద్మావతి తో పాటు కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు అభినందించారు.

# దిలావర్పూర్ గ్రామ సర్పంచ్ గా ఆంజనేయులు

**ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి**

స్థానిక సంస్థ ఎన్నికలు బుధవారం జరగగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని దిలావర్పూర్ గ్రామ సర్పంచిగా గోలను ఆంజనేయులు బిజెపి పార్టీ అభ్యర్థి పల్లె జితేందర్ రెడ్డి పై 197 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ నాకు గెలవడానికి కృషిచేసిన ప్రతి ఒక్క ఓటరుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామంలో ఏ సమస్యలున్న పార్టీలకు అతీతంగా పని చేస్తామన్నారు.



# స్వతంత్ర అభ్యర్థి బొమ్ము వెంకటేష్ యాదవ్ ఘనవిజయం

**ఎన్ని కుట్రలు చేసినా నిజమైన నాయకుడిని ఎన్నుకున్న ప్రజలు**

**గ్రామాభివృద్ధే లక్ష్యంగాపనిచేస్తా**

**గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు**

**పెద్ద గుమ్మడం గ్రామ సర్పంచ్ బొమ్మ ఎంకటేష్ యాదవ్.**

పెద్ద అడిచర్లపల్లి, దేవరకొండ, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)నల్గొండ జిల్లాలోని మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలు రసవత్తరంగా మారింది.కొన్ని పంచాయతీలో అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్లు లెక్కింపు సాగింది. గ్రామంలోని మొత్తం ఓట్ల సంఖ్య 780 కాగా అందులో స్వతంత్ర అభ్యర్థి బొమ్ము వెంకటేష్ యాదవ్ కి 286, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 262,మరియు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి 232 ఓట్లు పోలయ్యాయి. పెద్దడిచర్లపల్లి మండలం పెద్ద గుమ్మడం గ్రామంలో ప్రజలే బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి బొమ్ము వెంకటేష్ యాదవ్ ఘనవిజయం సాధించారు.దింతో గ్రామంలోని పండగ వాతావరణం నెలకొంది. బొమ్ము వెంకటేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచి అభ్యర్థిగా పోటీ చేయాలి అనుకోవడంతో ఆ పార్టీలోనే నాయకులు అతనిపై ఆరోపణలు చేసి పార్టీ నుండి సస్పెండ్ చేశారు అయినప్పటికీ(రెబల్) స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తిరుగులేని నాయకుడిగా ప్రజల అంతిమ తీర్పు ఇవ్వడంతో ఘనవిజయాన్ని సాధించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఏ పార్టీ ఆదరించక పోయిన తనను గ్రామ ప్రజలే గెలిపించారని గ్రామ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు సర్పంచిగా విజయం సాధించడంతో యువకుల్లో కొత్తఉత్సాహం కనపడింది. పెద్ద గుమ్మడం గ్రామంలో ధర్మమే గెలిచిందంటు యువకులు నినాదాలతో గ్రామం మారుమ్రోగింది.తన విజయానికి ప్రధానపాత్ర పోషించిన ఓటర్ మహాశ్రేయులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తుల నమ్మకం వోమ్ముకాకుండా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ గెలుపుతో నాపై బాధ్యత పెరిగిందని తన బాధ్యతని సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు..



# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆడెపు నగేష్ ఘనవిజయం

నిజమైన నాయకుడిని ఎన్నుకున్న ప్రజలు

గ్రామాభివృద్ధే లక్ష్యంగాపనిచేస్తా

గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు

దుగ్యల గ్రామ సర్పంచ్ ఆడెపు నగేష్



పెద్ద అడిచర్లపల్లి, దేవరకొండ, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)నల్గొండ జిల్లాలోని మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలు రసవత్తరంగా మారింది.కొన్ని పంచాయతీలో అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్లు లెక్కింపు సాగింది. పెద్దఅడిచర్లపల్లి మండలం దుగ్యాల గ్రామంలో వింత సంఘటన జరిగింది ఇక్కడ తొమ్మిది వార్డులు కాంగ్రెస్ నెంబర్లు విజయకేతనం సాధించగా అనూహ్యంగా ప్రజలే బిఆర్ఎస్ అభ్యర్థి ఆడెపు నగేష్ ఘనవిజయం 256 మెజారిటీ సాధించారు.దీంతో గ్రామంలోని పండగ వాతావరణం నెలకొంది. ఆడెపు నగేష్ అభ్యర్థిగా పోటీ చేసి తిరుగులేని నాయకుడిగా ప్రజల అంతిమ తీర్పు ఇవ్వడంతో ఘనవిజయాన్ని సాధించాడు. తనను గ్రామ ప్రజలే గెలిపించారని గ్రామ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు సర్పంచిగా విజయం సాధించడంతో యువకుల్లో కొత్తఉత్సాహం కనపడింది. దుగ్యాల గ్రామంలో ధర్మమే గెలిచిందంటూ యువకులు మరియు పెద్దలు నినాదాలతో గ్రామం మారుమ్రోగింది.తన విజయానికి ప్రధానపాత్ర పోషించిన ఓటర్ మహాశ్రేయులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తుల నమ్మకం వోమ్ముకాకుండా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ గెలుపుతో నాపై బాధ్యత పెరిగిందని తన బాధ్యతని సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు..

# సర్పంచ్ ఎన్నికల్లో యరగని రాధ నాగరాజు ఘన విజయం

-1180 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపు

-గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం

యరగని రాధ నాగరాజు



హుజూర్ నగర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)

సర్పంచ్ ఎన్నికల్లో యరగని రాధ నాగరాజు ఘన విజయం సాధించారు మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో బుధవారం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి యరగని రాధ నాగరాజు సర్పంచ్గా ఘన విజయం సాధించారు. మొత్తం 2600 ఓట్లు పై చిలుకు ఉండగా 1180 ఓట్ల భారీ మెజార్టీతో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి షేక్ సలీమా రంజాన్ ఓడించి గ్రామ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు.ఎన్నికల ప్రచారం సమయంలో గ్రామాభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాలను ప్రధాన అజెండాగా పెట్టుకుని ప్రజలను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా యువత, మహిళలు పెద్ద సంఖ్యలో మద్దతు పలికినట్లు తెలుస్తోంది. ఫలితాలు వెలువడిన అనంతరం గ్రామంలో సంబరాలు అంబరాన్ని తాకాయి. అభిమానులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఎరగని రాధ నాగరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే నా ప్రధాన లక్ష్యం అందరి సహకారంతో పారదర్శక పాలన అందిస్తానని తెలిపారు. గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరించి, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విజయంతో గ్రామంలో కొత్త ఆశలు చిగురిస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# మాటూరు గ్రామ సర్పంచ్ గా సిద్ధులు ఘనవిజయం

ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి




స్థానిక సంస్థ ఎన్నికలు మూడో విడతలో నిర్వహించగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జన్నే సిద్ధులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దడిగే సత్యనారాయణ పై 150 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా సిద్ధులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు గ్రామంలో ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# దుఃఖంలో ధైర్యం నింపిన బీఆర్ఎస్ రూ.66,500 సాయం



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి): మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన ఏపూరి రాజశేఖర్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. వారి అంత్యక్రియల సందర్భంగా ఇంద్రియాల బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు రూ. 66,500/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, రాజశేఖర్ కుటుంబానికి పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఈ సహాయం కొంతమేరైనా ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ మెంబర్ నోముల మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎదునోజు రాజానారాయణ, బీఆర్ఎస్ నాయకులు గరిసె జంగయ్య, బీజేపీ నాయకులు చింతల రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ మొగిలిపాక పోచయ్య, చింతల తిరుమలేష్, గడ్డం శెట్టి, సుర్వి రాము, బోయిని పరమేష్, గరిసె నరసింహ, పట్టణం గణేష్, చింతల హరికృష్ణ, కాథరాశి మల్లేష్, గరిసె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్న వార్డు సభ్యులు.

మా పాత్ర లేకుండానే ఉపసర్పంచ్ ఎన్నిక

రాజాపేట, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి) మమ్మల్ని సంప్రదించకుండానే మా పాత్ర లేకుండానే దౌర్జన్యంగా ఉపసర్పంచ్ ఎన్నిక చేశారని మండలంలోని బొందుగుల వార్డ్ మెంబర్లు ఆరోపించారు. ఈ మేరకు వారు సమావేశం ఏర్పాటు చేసుకొని పత్రిక ప్రకటన ఇచ్చారు. బిజెపి నుంచి నలుగురు వార్డు మెంబర్లమైన ఒకటి,మూడు, ఐదు, ఏడవ వార్డు,ఇండిపెండెంట్ మెంబర్లైన ఎనిమిది, 12వ వార్డు మెంబర్లను మాకు తెలియకుండానే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారని అన్నారు. వెంటనే విచారణ చేయాలని వార్డ్ మెంబర్లు మర్ల శ్రీను, గొల్లూర్ పుష్ప, ముక్కు శ్రీధర్, పుట్ట చంద్రశేఖర్, గోపగాని వెంకటేశం,శీలం గాళ్ళమ్మలు కోరారు. విచారణ చేసి న్యాయం చేయాలని వారు కోరారు.



## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా శ్రీనివాస్ ఘనవిజయం

ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి



మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల శ్రీనివాస్ సర్పంచ్ గా ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య రాకుండా పారిశుద్ధ్య సమస్య రాకుండా చూస్తానన్నారు. గ్రామంలో మట్టి రోడ్లు లేకుండా సిసి రోడ్లు వేసి గ్రామ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్క ఓటర్కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు

## పంచాయతీ ఎన్నికలో సోమారిగూడెంలో అధికారులపై రాళ్లు విసరడంపై పలువురిపై కేసు నమోదు...

-40మందిపై కేసు నమోదు..10అరెస్ట్ రిమాండ్ తరలింపు..

-మిగితా వారి కోసం ముమ్మరంగా గాలింపు

నిడమనూరు,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):నిడమనూరు మండలంలోని సోమవారిగూడెంలో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రశాంతం జరిగిన వాతావరణం ...ఎన్నికలు సంబంధించిన కౌంటింగ్ లెక్కింపు సమయానికి సాయంత్రం సోమవారిగూడెం గ్రామంలో ఉదృతి నెలకొన్నది. కాంగ్రెస్ అభ్యర్థి చెరక సంధ్య దాదాపు 22ఓట్లతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. కానీ ఓట్ల లెక్కింపులో సరిగా జరగలేదని రీకౌంటింగ్ నిర్వహించాలని ప్రత్యేక బిఆర్ఎస్ వర్గం వారు అక్కడ ఆందోళన దిగారు.ఈపరిస్థితి విషమించడంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, డిఎస్పీ రాజశేఖర్ రాజు,హాలియ సిఐ సంతోష్ రెడ్డి, ఎస్ఐ సురేష్ లు కలిసి బెటాలియన్ తో ఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసుల సిబ్బందితో కలిసి...సోమవారి గూడెం చెరుకునే లోపు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎన్నికల సిబ్బంది, పోలీసులపై రాళ్లు వేయగా ఈ ఘటన ఓ కానిస్టేబుల్ వెంకట్ కు గాయాలు కావడంతో వాళ్లపై లాఠీచార్జి చేయడంతో పాటు 40మంది ఆందోళనకారులపై నిడమనూరు ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సంఘటనకు సంబంధించి ఆందోళన చేసిన వారిలో 10మందిలో 1.నూనె ఉపేందర్,2.కోటేష్ లతో పాటు మరో ఎనిమిది మందిని అరెస్టు చేసి కోర్టులో జడ్జీ ముందు హాజరుపరిచి.. వారిని రిమాండ్ తరలించినట్లు నిడమనూరు ఎస్ఐ సురేష్ తెలిపారు.మిగితా వారి కోసం ముమ్మరంగా గాలింపు చేపట్టారు త్వరలోనే పట్టుబడి చేసి అరెస్ట్ చేసి రిమాండ్ తరలిస్తామని తెలిపారు.

# పలు మండలాలలో కరెంటు సరఫరాలో అంతరాయం - డి ఇ శ్రీనివాస చారి



మిర్యాలగూడ, డిసెంబర్ 17,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని పలు మండలాలలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస చారి బుధవారం తెలిపారు. స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ మిర్యాలగూడ 220 కెవి సబ్ స్టేషన్ లో స్టేషన్ మెయింటెనెన్స్ సందర్భంగా మిర్యాలగూడ రూరల్, త్రిపురారం, వేములపల్లి మండలాలతోపాటు, వన్ టౌన్,టూ టౌన్ పరిధిలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ఎంత రాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ రవికుమార్, టూ టౌన్ ఏ ఈ రవీందర్ రెడ్డి, సబ్ ఇంజనీర్ అమర్ సింగ్, బాలు, నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అబిడ్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాయిని అమరావతి ఘనవిజయం



ఆలేరు డిసెంబర్ 17 ప్రజా జ్యోతి

స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నూతన గ్రామపంచాయతీగా ఏర్పడ్డ అబిడ్ నగర్ సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయిని అమరావతి రామచంద్ర రెడ్డి ఘనవిజయం సాధించారు. అనంతరం గ్రామస్తులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్తులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గాలి పంపు దగ్ధం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)

మండలంలోని జలాల్ పూర్ అయ్యప్ప గుడి సమీపంలోని మరాఠి జమాల్‌కు చెందిన గాలి పంపు విద్యుత్ షాక్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో గాలి పంపు పూర్తిగా దగ్ధమై, అందులో ఉన్న ఎయిర్ కంప్రెసర్‌తో పాటు కొత్త టైర్లు, ట్యూబులు కాలిపోయి సుమారు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఇంజన్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. వారు సకాలంలో చేసిన ప్రయత్నాల వల్ల ప్రమాదం మరింత వ్యాప్తి చెందకుండా నిలిచింది.



# కేంద్రం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడం దుర్మార్గం

### రాష్ట్రంలో లక్షలాదిమంది గిరిజనులు ఉపాధికి దూరమయ్యే ప్రమాదం

### - గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్

మిర్యాలగూడ, డిసెంబర్ 17,( ప్రజాజ్యోతి ):

కేంద్ర బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ - 2025 పేరుతో నూతన బిల్లును పార్లమెంటులో ఆమోదం కోసం పెట్టడాన్ని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్ తీవ్రంగా ఖండించారు.బుధవారం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయం వలన తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది గిరిజనులు ఉపాధికి దూరమై వలసలు వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేని సమయాల్లో ఉపాధి చూపాలని పేదలు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు,దళితులు ఐక్యంగా వామపక్షాలు, గిరిజన,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై పోరాడి 2005 లో ఉపాధి హామీ చట్టాన్ని సాధించు కున్నారని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టం వలన గత మూడు దశాబ్దాలుగాకోట్లాదిమంది పేదలు, గిరిజనులు, దళితులు,వ్యవసాయ కార్మికుల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఎంతగానో దోహదం చేసిందని అన్నారు. రాష్ట్రంలో గిరిజన గూడేలు, తండాలలో పనులు లేక సుదూర రాష్ట్రాలకు వలసలు వెళ్లే దుస్థితిని ఉపాధి హామీ చట్టం కొంతవరకు నివారించగలిగిందన్నారు. ఈ చట్టాన్ని పట్టణాల్లో సైతం అమలు చేయాలనే డిమాండ్లు వస్తున్న క్రమంలో కేంద్ర బిజెపి ప్రభుత్వంకుట్రపూరితంగా చట్టాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు.ఉపాధి హామీ చట్టం స్థానంలో ప్రభుత్వా ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉపాధి పనులు చూపాలనే ఉద్దేశంతో పథకం రూపంలో మార్చడం బిజెపి,ఆర్ఎస్ఎస్ యొక్క భూస్వామ్య మనువాద భావజాలానికి నిదర్శనమనిఆరోపించారు. ఇకనుండి కేంద్రం నుండి 100శాతం నిధులు ఇవ్వాల్సిన స్థానంలో కేవలం 60 శాతమే ఇస్తాము,మిగిలినది రాష్ట్రాలు భరించాలని చెప్పడం అంటే చట్టం యొక్క లక్ష్యాన్ని పూర్తిగా కాలరాయడమేనన్నారు. జాబ్ కార్డుల రేషన లైజేషన్ పేరుతో



ప్రస్తుతం ఉపాధి పొందుతున్న కోట్లాదిమంది కార్డులను నిర్లక్షణంగాతొలగించేందుకు కొత్త నిబంధన చేర్చిందని విమర్శించారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు జరుగుతున్న 60 రోజుల కాలవ్యవధి వరకు ఉపాధి పనులు నిలిపివేయాలనడం భూస్వాములు,ధనిక రైతులపై ఆధారపడమని చెప్పడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం స్థానంలో తెస్తున్న నూతన ఉపాధి పథకాన్నివ్యతిరేకించాలని, ఉపాధికి గ్యారెంటీ ఇచ్చే పాత చట్టాన్ని అమలు చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పై ప్రజాస్వామ్య వాదులు, గిరిజన, ప్రజా సంఘాలు పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లును వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, లక్ష్మణ్,శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే కుంభంను కలిసిన శివారెడ్డిగూడెం పంచాయతీ

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):

హైదరాబాద్‌లోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిను భూదాన్ పోచంపల్లి మండలంలోని శివారెడ్డి గూడెం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ బొక్క మల్లారెడ్డి, ఉప సర్పంచ్ చిలుకల సంతోష్, వార్డ్ సభ్యులు కందాడి విజయ విష్ణు, గంగిరెడ్డి సందీప్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై చర్చలు జరిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్, జిల్లా నాయకులు ఉప్పునూతల



వెంకటేష్, వారాల రామచంద్రారెడ్డి, మేకల రామకృష్ణారెడ్డి, వారాల నవీన్, బొక్క రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి భారీ మెజారిటీతో ఘనవిజయం

### గ్రామాభివృద్దే లక్ష్యంగాపనిచేస్తా

### గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు

### గుడిపల్లి గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి

గుడిపల్లి, దేవరకొండ, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)నల్గొండ జిల్లాలోని మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలు రసవత్తరంగా మారింది.కొన్ని పంచాయతీలో అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్లు లెక్కింపు సాగింది. గుడిపల్లి మండలం %ఠ% గ్రామంలో ప్రజలే బిఆర్ఎస్ అభ్యర్థి కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గారు ఘనవిజయం 500 మెజారిటీ సాధించారు.దింతో గ్రామంలోని పండగ వాతావరణం నెలకొంది. కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి తిరుగులేని నాయకుడిగా ప్రజల అంతిమ తీర్పు ఇవ్వడంతో ఘనవిజయాన్ని సాధించాడు. తనను గ్రామ ప్రజలే గెలిపించారని గ్రామ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు సర్పంచిగా విజయం సాధించడంతో యువకుల్లో కొత్తఉత్సాహం కనపడింది. గుడిపల్లి గ్రామంలో ధర్మమే గెలిచిందంటు యువకులు మరియు పెద్దలు నినాదాలతో గ్రామం మారుమ్రోగింది.తన విజయానికి ప్రధానపాత్ర పోషించిన ఓటర్ మహాశ్రేయులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తుల నమ్మకం వొమ్ముకాకుండా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ గెలుపుతో నాపై బాధ్యత పెరిగిందని తన బాధ్యతని సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు..



# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దూదిపాల అశ్విని రాజేందర్ రెడ్డి ఘనవిజయం

**ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం**

**గ్రామాభివృద్ధే లక్ష్యంగాపనిచేస్తా**

**గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు**

**చిలకమర్రి గ్రామ సర్పంచ్ దూదిపాల అశ్విని రాజేందర్ రెడ్డి**

పెద్ద అడిచర్లపల్లి, దేవరకొండ, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)నల్గొండ జిల్లాలోని మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలు రసవత్తరంగా మారింది.కొన్ని పంచాయతీలో అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్లు లెక్కింపు సాగింది. గుడిపల్లి మండలంలోని చిలకమర్రి గ్రామ ప్రజలే బిఆర్ఎస్ అభ్యర్థి దూదిపాల అశ్విని రాజేందర్ రెడ్డి గారు ఘనవిజయం సాధించారు.దింతో గ్రామంలోని పండగ వాతావరణం నెలకొంది. దూదిపాల అశ్విని రాజేందర్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి తిరుగులేని నాయకుడిగా ప్రజల అంతిమ తీర్పు ఇవ్వడంతో ఘనవిజయాన్ని సాధించాడు. తనను గ్రామ ప్రజలే గెలిపించారని గ్రామ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు సర్పంచిగా విజయం సాధించడంతో యువకుల్లో కొత్తఉత్సాహం కనపడింది. గుడిపల్లి గ్రామంలో ధర్మమే గెలిచిందంటు యువకులు మరియు పెద్దలు నినాదాలతో గ్రామం మారుమ్రోగింది .తన విజయానికి ప్రధానపాత్ర పోషించిన ఓటర్ మహాశ్రేయులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తుల నమ్మకం వోమ్ముకాకుండా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ గెలుపుతో నాపై బాధ్యత పెరిగిందని తన బాధ్యతని సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు..



# ఎమ్మెల్యేతో పెద్దగూడెం పంచాయతీ భేటి

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

హైదరాబాద్‌లోని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిను భూదాన్ పోచంపల్లి మండలంలోని పెద్దగూడెం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ పక్కిరు లత నర్సిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం నూతన సర్పంచ్ ను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో



నాయకులు పక్కిరు మల్లారెడ్డి, కందడి యాదిరెడ్డి, పక్కిరు యధిరెడ్డి, గట్టు రాంరెడ్డి, కాసుల మల్లేష్ గౌడ్, కాసుల బాలరాజ్, కంచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండలంలో ముగిసిన మూడవ విడత పంచాయతీ ఎన్నికలు

**92.83శాతం పోలింగ్ నమోదు**

**గుండాల డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి):**

గుండాల మండలంలోని మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి.మూడవ విడతలో భాగంగా మండలంలోని 20 గ్రామాలలో జరిగిన ఎన్నికల్లో 92.83 శాతం పోలింగ్ నమోదయింది. మండలంలో మూడవ విడతలో 20 గ్రామపంచాయతీలు,182 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.ఇందులో 20 సర్పంచులు 182 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. మండలంలో ఉదయం 9 గంటల వరకు 29.99శాతం,11 గంటల వరకు 62.05 శాతం,ఒంటి గంట వరకు 92.63 శాతం నమోదు అయింది.పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి వరకు నిర్వహించారు.ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించారు.ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు. మండలంలో మొత్తంగా 92.83 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలంలో మూడవ విడతలో భాగంగా ఎన్నికలు జరిగిన గుండాల మండలంలో 87 శాతం, సీతారాంపురం గ్రామంలో 92 శాతం, అనంతారం గ్రామంలో 94 శాతం, సుద్దాల గ్రామంలో 94 శాతం, వస్తా కొండూరు గ్రామంలో 93 శాతం, వెల్మజాల గ్రామంలో 91శాతం, పెద్ద పాడిశాల గ్రామంలో 92 శాతం,బండ కొత్తపల్లి గ్రామంలో 94 శాతం పోలింగ్ నమోదైంది.



మూడవ విడత ఎన్నికలు జరిగిన గుండాల మండలంలోని మొత్తం మంది ఓటర్లలో 24201 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో



పురుషులు 12310, మహిళలు 11891,పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు పట్టిష్టమైన చర్యలు చేపట్టారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటేయడానికి పట్టణాలు,నగరాల నుంచి ప్రజలు పల్లె బాట పట్టారు.పెద్ద ఎత్తున సొంతూళ్లకు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# శ్రీ వెంకటాద్రి జ్యువెలరీ షాపు ప్రారంభం

**వినియోగదారుల మన్ననలను పొందాలి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):వినియోగదారులకు నాణ్యమైన బంగారాన్ని



అందించి వారి మన్ననలను పొందాలని సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు అంతటి విజయకుమార్ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పూల సెంటర్ లో శ్రీ వెంకటాద్రి జ్యువెలరీ షాపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ఈ వ్యాపారంలో వినియోగదారులకు సర్వీస్ అందిస్తున్నారని తెలిపారు.భవిష్యత్తులో వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వాహకులు మామిడి నాగ వెంకట హరీష్ కుష్మిత మాట్లాడుతూ కస్టమర్లకు ఎప్పటికప్పుడు నూతన మోడల్స్ ను నాణ్యత,మన్నికతో బంగారు ఆభరణాలను అందిస్తామని తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంకు వచ్చిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ సింహాద్రి,ట్రెజరరి బుర్ర మధు,మామిడి శ్రీనివాస్,వెంకట రవితేజ,లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అడిచర్లపల్లి గ్రామ సర్పంచ్ గా వంగాల శ్రీనివాస్ రెడ్డి

**భారీ మెజార్టీతో గెలుపు**

**గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు**

**గ్రామ అభివృద్ధి కృషి చేస్తా**

పెద్ద అడిచెర్లపల్లి, దేవరకొండ, డిసెంబర్ 17 ప్రజా జ్యోతి స్థానిక సంస్థ ఎన్నికలలో భాగంగా నల్గొండ జిల్లా పెద్ద అడిచర్లపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంగాల శ్రీనివాస్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామంలో గెలవడానికి సహకరించిన ప్రతి ఒక్క ఓటరుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామ సమస్యలు అందరి సమక్షంలో తీరుస్తానాని తెలిపారు. ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉంటారని హామీ ఇచ్చారు.



# రానున్నది మన ప్రభుత్వమే.!

## - ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి
## - నూతన సర్పంచ్ ఉపసర్పంచ్‌కు శుభాకాంక్షలు

**హాలియా,డిసెంబర్17(ప్రజా జ్యోతి) :**

మూడు సంవత్సరాల తర్వాత ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రానుందని నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు.తాజాగా గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వీర్ల గడ్డ తండా సర్పంచ్ కొప్పుల రమణ భగవాన్ ఉపసర్పంచ్ చిత్రం ప్రసాద్ ఘన విజయం సాధించారు.బుధవారం ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీ మద్దతు దారుల గెలుపు కోసం కృషి చేసిన నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాల అభివృద్ధికి తన పూర్తి



సహకారం ఉంటుందని ప్రజా ప్రతినిధులకు భరోసా కల్పించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు గండు నవీన్,కుర్ర మౌనిక అశోక్,రాత్ల హరీష్, ఆదిమల్ల సుధా నాగేష్,మనాది కృష్ణ,మాజీ సర్పంచ్ సంధ్యా రాము నాయక్,మనాది శేఖర్,మనాది పురుషోత్తం,భీమా నాయక్, మనాది సైదులు,రావుల శ్రీనివాస్, చంద్రమౌళి, లచ్చు,రాములు, రమేష్,సతీష్, దత్తు,ప్రభాకర్, ఉపేందర్,రామకోటి,మురళి హాథిరామ్, జలంధర్,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారి స్వగ్రామంలో ఎగిరిన కాంగ్రెస్ జెండా సర్పంచిగా చిరుమర్తి ధర్మయ్య

నార్కట్ పల్లి, డిసెంబర్ 17 ( ప్రజా జ్యోతి ): కాంగ్రెస్ కంచుకోటగా పేరు పోందిన నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామం మంత్రిగారి స్వగ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన చిరుమర్తి ధర్మయ్య గెలుపొందారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో మండలంలో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు.



మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీర్వాదంతో అభివృద్ధి పథంలో నడిపిస్తామంటున్న గెలుపొందిన సర్పంచ్ లు గెలుపొందిన సర్పంచ్ లకు తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

# యాదగిరిసుడి సన్నిధిలో అందుబాటులోకి అంబులెన్స్ సేవలు- పోలీస్ పెట్రోలింగ్.

**యాదగిరిగుట్ట డిసెంబర్17(ప్రజా జ్యోతి):**

యాదగిరిగుట్టకు వచ్చే భక్తుల సౌఖర్యార్థం మెడికవర్ హాస్పిటల్ సౌజన్యం తో కొండపైన 24/7 అంబులెన్సు సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు బుధవారం ఆ అంబులెన్సు వాహన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో ఆలయ అనువంశిక ధర్మకర్త, దేవస్థాన అధికారులు, ప్రధాన అర్చకులు మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.టెంపుల్ ఈవో నిర్ణయం మేరకు భక్తుల భద్రత దృష్ట్యా దేవస్థానంలో పెట్రోలింగ్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. ఈ పెట్రోలింగ్ వాహనం ఎస్పీఎఫ్ సిబ్బందిచే 24 గంటలూ భక్తుల భద్రతార్థం కొండపై, కొండకింద, గోశాల, పాత గుట్ట తదితర ప్రాంతాలలో గస్తీ తిరుగుతూ భక్తులకు తగిన రక్షణ కల్పిస్తుందన్నారు. దేవస్థాన భక్తుల నుండి వచ్చిన ఆదాయం 17 లక్షల రూపాయలు







అని ఆలయ అధికారులు తెలిపారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను న్యూ లైఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మామిడి సాంసన్, గ్రేసమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ నటుడు, ప్రసంగికులు పాస్టర్ హెవెల్ రాజా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు వేల సంవత్సరాల క్రితం డిసెంబర్ 24న అర్ధరాత్రి దాటిన తర్వాత జీసస్ జన్మించారని, ప్రతి సంవత్సరం డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ పండుగను జరుపుకుంటారని తెలిపారు.డిసెంబర్ మాసం అంటేనే క్రిస్మస్ గుర్తుకు వస్తుందన్నారు.ఈ నెల అంతా కూడా క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ ఎం.ప్రభుదాస్, పాస్టర్ రెవరెండ్ బిసప్ సల్మాన్ రాజ్, పాస్టర్ రెవరెండ్ పౌల్, పాస్టర్ రెవరెండ్ ప్రభుదాస్, పాస్టర్ రెవరెండ్ జాన్ మార్క్, పాస్టర్ రెవరెండ్ సామెల్, పాస్టర్ రెవరెండ్ బాబురావు, పాస్టర్ కిరణ్, ఫాస్టర్ రెవరెండ్ గాబ్రిల్ , ఆజర్య , జీవన్ మాథ్యూ, శాంత కుమారి,మామిడి బ్రదర్ రంజిత్ ఓపిర్ తదితరులు పాల్గొన్నారు.

### మోత్కూరు మండల కేంద్రంలో పలు గ్రామాల్లో కాంగ్రెస్ జెండా

మోత్కూర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోనీ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీసు వెంకటయ్య, ఘన విజయం సాధించారు. ప్రజల నుంచి వెల్లువెత్తిన మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ఈ గ్రామ పంచాయతీలో పట్టుబిగించిందని రాజకీయ వర్గాలు



వెల్లడించాయి. ఇంటింటి ప్రచారం, గ్రామస్థాయి సమావేశాలు, స్థానిక సమస్యలపై స్పష్టమైన వైఖరి ప్రజలను ఆకట్టుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి%–%సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు ఉన్న విశ్వాసమే ఈ విజయానికి కారణమని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. భారీ మెజార్టీ గెలిపించినందుకు గ్రామ నాయకులకు పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు సర్పంచ్ పదవితో ప్రజాసేవలో ముందుండి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాయనబోయిన శ్రీనయ్య ఘనవిజయం

**నిజమైన నాయకుడిని ఎన్నుకున్న ప్రజలు**

**గ్రామాభివృద్ధే లక్ష్యంగాపనిచేస్తా**

**గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు**

**వద్దిపట్ల గ్రామ సర్పంచ్ రాయనబోయిన శ్రీనయ్య**

పెద్ద అడిచర్లపల్లి, దేవరకొండ, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)నల్గొండ జిల్లాలోని మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలు రసవత్తరంగా మారింది.కొన్ని పంచాయతీలో అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్లు లెక్కింపు సాగింది. పెద్ద అడిచర్లపల్లి మండలంలోని వద్దిపట్ల గ్రామ ప్రజలే బిఆర్ఎస్ అభ్యర్థి రాయనబోయిన శ్రీనయ్య గారు ఘనవిజయం సాధించారు.దింతో గ్రామంలోని పండగ వాతావరణం నెలకొంది. రాయనబోయిన శ్రీనయ్య సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి తిరుగులేని నాయకుడిగా ప్రజల అంతిమ తీర్పు ఇవ్వడంతో ఘనవిజయాన్ని సాధించాడు. తనను గ్రామ ప్రజలే గెలిపించారని గ్రామ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు సర్పంచిగా విజయం సాధించడంతో యువకుల్లో కొత్తఉత్సాహం కనపడింది. వద్దిపట్ల గ్రామంలో ధర్మమే గెలిచిందంటు యువకులు మరియు పెద్దలు నినాదాలతో గ్రామం మారుమ్రోగింది.తన విజయానికి ప్రధానపాత్ర పోషించిన ఓటర్ మహాశ్రేయులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తుల నమ్మకం వోమ్ముకాకుండా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ గెలుపుతో నాపై బాధ్యత పెరిగిందని తన బాధ్యతని సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు..



# బిఆర్ఎస్ పార్టీ 2 వార్డ్ అభ్యర్థి ఘనవిజయం

**గ్రామాభివృద్ధే లక్ష్యంగాపనిచేస్తా**

**గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు**

**అజ్మాపురం గ్రామ 2 వార్డ్ అభ్యర్థి**

**ఇరగదిండ్ల గోవర్ధన్ ఘనవిజయం**



పెద్ద అడిచర్లపల్లి, దేవరకొండ, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)నల్గొండ జిల్లాలోని మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలు రసవత్తరంగా మారింది.కొన్ని పంచాయతీలో అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్లు లెక్కింపు సాగింది. గుడిపల్లి మండలంలోని అజ్మపురం గ్రామ ప్రజలే బిఆర్ఎస్ పార్టీ రెండో వార్డు అభ్యర్థి ఇరగదిండ్ల గోవర్ధన్ ఘనవిజయం సాధించారు.దింతో గ్రామంలోని పండగ వాతావరణం నెలకొంది. ఇరగదిండ్ల గోవర్ధన్ అభ్యర్థిగా పోటీ చేసి తిరుగులేని నాయకుడిగా ప్రజల అంతిమ తీర్పు ఇవ్వడంతో ఘనవిజయాన్ని సాధించాడు. తనను గ్రామ ప్రజలే గెలిపించారని గ్రామ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు సర్పంచిగా విజయం సాధించడంతో యువకుల్లో కొత్తఉత్సాహం కనపడింది. అజ్మపురం గ్రామంలో ధర్మమే గెలిచిందంటు యువకులు మరియు పెద్దలు నినాదాలతో గ్రామం మారుమ్రోగింది.తన విజయానికి ప్రధానపాత్ర పోషించిన ఓటర్ మహాశ్రేయులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తుల నమ్మకం వోమ్ముకాకుండా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ గెలుపుతో నాపై బాధ్యత పెరిగిందని తన బాధ్యతని సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు..

# మహిళా క్రికెటర్ శ్రీచరణికి నగదు ప్రోత్సాహకం

**రూ.2.5 కోట్ల చెక్‌ను అందజేసిన మంత్రి లోకేశ్**

**అమరావతి,**

మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకం అందజేసింది. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన శ్రీచరణిని ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. మంత్రి నారా లోకేష్ రూ.2.5 కోట్ల చెక్‌ను శ్రీచరణికి అందజేశారు. బుధవారం ఉండవల్లి నివాసంలో క్రికెటర్ శ్రీచరణికి మంత్రి లోకేష్ స్వయంగా చెక్‌ను అందించారు. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.2.5 కోట్ల మేర నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని సర్కార్ కేటాయించింది. అలాగే డిగ్రీ పూర్తయిన తర్వాత శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి క్రికెట్ బి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రమావత్ కిషన్ నాయక్ ఘనవిజయం

**నిజమైన నాయకుడిని ఎన్నుకున్న ప్రజలు**

**గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా**

**గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు**

**చిలకమర్రి గ్రామ సర్పంచ్ రమావత్ కిషన్ నాయక్**



పెద్ద అడిచర్లపల్లి, దేవరకొండ, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి)నల్గొండ జిల్లాలోని మూడో విడత స్థానిక సంస్థ ఎన్నికలు రసవత్తరంగా మారింది.కొన్ని పంచాయతీలో అభ్యర్థుల మధ్య నువ్వానేనా అన్నట్లు లెక్కింపు సాగింది. గుడిపల్లి మండలంలోని పడమటి తండా గ్రామ ప్రజలే బిఆర్ఎస్ అభ్యర్థి రమావత్ కిషన్ నాయక్ ఘనవిజయం సాధించారు.దింతో గ్రామంలోని పండగ వాతావరణం నెలకొంది. రమావత్ కిషన్ నాయక్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి తిరుగులేని నాయకుడిగా ప్రజల అంతిమ తీర్పు ఇవ్వడంతో ఘనవిజయాన్ని సాధించాడు. తనను గ్రామ ప్రజలే గెలిపించారని గ్రామ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు సర్పంచిగా విజయం సాధించడంతో యువకుల్లో కొత్తఉత్సాహం కనపడింది. పడమటి తండా గ్రామంలో ధర్మమే గెలిచిందంటు యువకులు మరియు పెద్దలు నినాదాలతో గ్రామం మారుమ్రోగింది.తన విజయానికి ప్రధానపాత్ర పోషించిన ఓటర్ మహాశ్రేయులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తుల నమ్మకం వోమ్ముకాకుండా గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ గెలుపుతో నాపై బాధ్యత పెరిగిందని తన బాధ్యతని సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు..

# గరిడేపల్లి మండలంలో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు

**25 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి**

**కాంగ్రెస్ పార్టీ - 13,కాంగ్రెస్ రెబల్ - 02,బిఆర్ఎస్ పార్టీ - 06,బిఆర్ఎస్ రెబెల్ - 01,సిపిఐ - 02, ఇండిపెండెంట్ -1 అభ్యర్థులు పోటీ చేసి గెలుపొందారు.**

**గరిడేపల్లి,డిసెంబర్ 17( ప్రజా జ్యోతి):**



గరిడేపల్లి మండల పరిధిలో 33 గ్రామపంచాయతీలు కలవు.అందులో అబ్బిరెడ్డి గూడెం,లక్ష్మీపురం, మంగాపురం, కోదండరామపురం,రాయిని గూడెం, కాల్వపల్లి, వెంకట్రాంపురం, మర్రికుంట వీరంతా కాంగ్రెస్ మద్దతుదారులే.25 గ్రామ పంచాయతీలలో గెలుపొందిన అభ్యర్థులు రంగాపురం - కట్టా కళ్యాణి - సిపిఐ,కొత్తగూడెం - నకిరేకంటి సుధ నాగరాజు - బిఆర్ఎస్,ఎల్బీనగర్ - బోధ సైదిరెడ్డి - బిఆర్ఎస్,లచ్యా తండా - వాంకుడోతు శారద రవి - స్వతంత్ర అభ్యర్థి,కొండాయి గూడెం - కందుల మంగమ్మ కోటిరెడ్డి - కాంగ్రెస్,చిన గారకుంట తండ - మాలోతు సుధాకర్ - కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థి,పరెడ్డిగూడెం - కేతేపల్లి నర్సయ్య - కాంగ్రెస్,శీత్లా తండా - గుగులోతు బుజ్జి లకుపతి - కాంగ్రెస్, రామచంద్ర పురం - బొలిశెట్టి లక్ష్మమ్మ - బిఆర్ఎస్,కల్మల్ చెరువు - బచ్చలకూరి శ్రీను - బిఆర్ఎస్,సర్వారం - చింతకాయల వినోద నాగేశ్వర్ రావు - కాంగ్రెస్ రెబెల్,గారకుంట తండా - బాణోతు అరుణ రమేష్ - కాంగ్రెస్, కీతవారి గూడెం - కీత రామనాథం - బిఆర్ఎస్,కుతుబ్ షా పురం - ఆకుల కృష్ణ - కాంగ్రెస్,గడ్డిపల్లి - మాశెట్టి నాగలక్ష్మి శ్రీహరి,గరిడేపల్లి - మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య - కాంగ్రెస్,పొనుగోడు - కటకం వేణు - కాంగ్రెస్,గానుగబండ - కడియాల పద్మ అప్పయ్య - సిపిఐ,అప్పన్నపేట - నందిపాటి కవిత జానయ్య - కాంగ్రెస్, వెలిదండ - చెనగాని సాంబయ్య - కాంగ్రెస్,కొనాయి గూడెం - సఖినాల సైదమ్మ - బిఆర్ఎస్,తాళ్ళ మల్కాపురం - కుర్రి మహేశ్ - కాంగ్రెస్,కాచవారి గూడెం - కాచారపు నరసింహా రావు - కాంగ్రెస్, రేగుల గడ్డ తండా - బాణోతు సరోజ నాగేశ్వర్ రావు,కట్టవారి గూడెం - కీత వెంకటేశ్వర్లు - కాంగ్రెస్ సర్పంచులుగా విజయం సాధించారు.

# పాలడుగు సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థి అంతటి భగవంత్ ఘన విజయం

**168 ఓట్ల భారీ మెజార్టీతో ప్రజల తీర్పు**

**మోత్కూర్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని పాలడుగు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన అంతటి భగవంత్ 168 ఓట్ల భారీ మెజార్టీతో సర్పంచ్‌గా ఘన విజయం సాధించారు. ప్రారంభం నుంచే ప్రజల మద్దతు స్పష్టంగా కనిపించగా, తుది ఫలితాల్లో భగవంత్ విజయం గ్రామంలో ఉత్సాహాన్ని నింపింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు, బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన విజయం గ్రామ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, ప్రతి సమస్యను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అంతటి భగవంత్ తెలిపారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా పాలన సాగిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, పాలడుగును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.



# సంస్థాన్ నారాయణపురం మండలంలో కాంగ్రెస్ అధిక స్థానాలు కైవసం

## బిఆర్ఎస్ మద్దతు దారులు 11 స్థానాలు కైవసం

## మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి భారీ విజయం








సంస్థాన్ నారాయణపురం,

డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలను గెలుపొందింది. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి భారీ విజయాన్ని సాధించారు. మండలంలో 26 గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలలో విజయం సాధించింది. జనగాం గ్రామంలో సర్పంచ్ ఓట్ల లెక్కింపును రాత్రి 10 గంటలకు ప్రారంభించడంతో అధికారుల తీరును పలువురు తప్పు పట్టారు. దీనితో ఆ సర్పంచ్ స్థానం ఫలితం తేలాల్సి ఉంది. బిఆర్ఎస్ పార్టీ సొంతంగా చిల్లాపురం, కొత్తగూడెం, లింగంవారి గూడెం, కంకణాలగూడెం, పొర్లగడ్డతండా తో కలిపి 5 సర్పంచు స్థానాలను కైవసం చేసుకున్నది. బిజెపికి, సిపిఐ, సిపిఎం, ఇండిపెండెంట్ అభ్యర్థులకు బిఆర్ఎస్ మద్దతును ప్రకటించగా బిజెపి రెండు, సిపిఐ 2, ఇండిపెండెంట్ అభ్యర్థులు 2 స్థానాలలో విజయం సాధించారు. అలాగే మండల కేంద్రంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి ఏకంగా 3027 ఓట్ల మెజార్టీని సాధించింది. మల్లారెడ్డిగూడెంలో అన్నం మల్లేష్, కడీలబావి తండాలో కాట్రోత్ లక్ష్మీ సాగర్ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా విజయం సాధించారు. అల్లం దేవి



చెరువు గ్రామంలో బిఆర్ఎస్ మద్దతుతో బిజెపి అభ్యర్థి సుర్వి సౌజన్య రాజు గౌడ్, చిమిర్యాలలో నూ బిఆర్ఎస్ మద్దతుతో బిజెపి అభ్యర్థి ఉప్పల రమేష్ గౌడ్ విజయం సాధించారు. కొత్తపురంలో బిఆర్ఎస్ మద్దతు సిపిఐ అభ్యర్థి కురిమిద్దె వినోద, మహమ్మదాబాద్ లో బిఆర్ఎస్ మద్దతుతో సిపిఐ అభ్యర్థి ముత్యాల అంజయ్య లు విజయం సాధించారు.

# ఆపరేషన్ సిందూర్ వ్యవహారం

## పృథ్వీరాజ్ చౌహాన్ వివాదాస్పద వ్యాఖ్యలు

## క్షమాపణలు చెప్పేది లేదని ప్రకటన

ముంబై,

ఆపరేషన్ సిందూర్‌పై మహారాష్ట్ర మాజీ సిఎం పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే తాను క్షమాపణలు చెప్పేది లేదని ఆయన ప్రకటించారు. పహల్గాంలో ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేసిన ఆపరేషన్ సిందూర్ గురించి మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. చవాన్ వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఈ క్రమంలో తన వ్యాఖ్యలను సమర్థించుకుంటూ క్షమాపణలు చెప్పేది లేదని స్పష్టం చేశారు. పుణెలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ గురించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇవికాస్త రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. దీనిపై భాజపా జాతీయ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ మాట్లాడుతూ.. పృథ్వీరాజ్ చవాన్ పాకిస్థాన్ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని విమర్శించారు. విజయ్ దివస్ నాడు మన సాయుధ దళాలను ఉద్దేశపూర్వకంగా దూషించి, వారిని రద్దు చేయాలంటూ వ్యాఖ్యానించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. చవాన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీలు ఎందుకు ఖండించలేదని, ఆయనపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సైన్యంపై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు మందలించిన విషయాన్ని ప్రస్తావించారు. చవాన్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా రాజ్యసభ ఎంపీ బ్రిజ్‌లాల్ కూడా చవాన్ వ్యాఖ్యలను ఖండించారు. కాంగ్రెస్ ఎప్పుడూ పాక్‌కు అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ.. భారత్‌ను అవమానిస్తుందని విరుచుకుపడ్డారు.

# మాయ చేస్తోన్న బంగారం...వెండి

## అనూహ్యంగా ధరల్లో భారీ పెరుగుదల

న్యూఢిల్లీ,

బంగారం, వెండి ధరల ర్యాలీ మళ్లీ మొదలైంది. మంగళవారం కాస్తంత తగ్గినట్టు అనిపించిన బంగారం, వెండి ధరలు బుధవారం ట్రేడింగ్ ప్రారంభం కాగానే ఆకాశాన్ని తాకాయి. పేదల బంగారంగా పేరుపడ్డ వెండి ధర వేగంగా పెరగడం చూసి జనాలు హడలిపోతున్నారు. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, బుధవారం ఉదయం 11.00 గంటలకు భారత్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,34,510కు చేరుకుంది. నిన్నటి ముగింపు ధరతో పోలిస్తే ఇది రూ.650 అధికం. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ పసిడి ధర కూడా రూ.600 మేర పెరిగి 1,23,300కు చేరుకుంది. వెండి ధర మాత్రం సామాన్యులను హడలెత్తించే స్థాయిలో పెరిగింది. ట్రేడింగ్ మొదలైన గంటల వ్యవధిలోనే ఏకంగా రూ.8900 మేర పెరిగి రూ.2,08,000కు చేరుకుంది. చెన్నైలో 24 క్యారెట్ పసిడి (10 గ్రాములు) ధర గరిష్ఠంగా రూ.1,35,280కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడల్లో కూడా ఇదే రేటు కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర చెన్నైలో రూ.1,24,000గా హైదరాబాద్, విజయవాడల్లో రూ.1,23,300గా ఉంది. కిలో వెండి ధర చెన్నైలో అత్యధికంగా రూ.2,22,000కు చేరుకుంది. హైదరాబాద్, విజయవాడల్లో కూడా ధర ఇదే రేంజ్‌లో కొనసాగుతోంది. బుధవారం ట్రేడింగ్‌లో ఇప్పటివరకూ బంగారం ధరలు అర శాతం మేర పెరగ్గా వెండి ఏకంగా 4 శాతం మేర పెరిగిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో నిరుద్యోగిత పెరుగుతుండటంతో ఫెడ్ రేట్ కోత మళ్లీ ఉంటుందన్న అంచనాలు, ఇతర సానుకూల భౌగోళిక రాజకీయ అంశాలు ధరలకు రెక్కలొచ్చేలా చేశాయి.

# కాంగ్రెస్‌కు అనుకూలంగా పోలీసులు తీరు

## మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత

## కుటుంబ సభ్యులతో కలసి ఓటేసిన మాజీమంత్రి

మెదక్,

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులకు అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తూ బీఆర్ఎస్ మద్దతుదారుల సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేశారని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం స్థానిక ఎన్నికల సందర్భంగా స్వగ్రామమైన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు పోలీసుల అండతో దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలో ఏ ఒక్క అభివృద్ధి పని చేయకపోగా.. గ్రామాల్లో ఓటర్లను మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు దిగుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధమైన చర్యగా ఆమె విమర్శించారు. పోలీసులు గత రెండు మూడు రోజులుగా వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, మండలంలోని బిజిలీపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త ఇంట్లోకి చొరబడి కొట్టడం అమానుషమని అన్నారు. అలాగే కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో బీఆర్ఎస్ మాజీ జడ్పీటీసీ ఇంట్లో లిక్కర్ అమ్ముతున్నారంటూ హడావుడి చేయడం రాజకీయ కక్షతో చేసిన చర్యగా ఆరోపించారు. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో నిన్న రాత్రి పోలీసుల పహారాలోనే డబ్బులు తీసుకువచ్చి లైట్లు ఆపేసి కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంపిణీ చేశారని ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి అక్రమాలకు పోలీసులు మౌనసాక్షిగా ఉండటం ప్రజాస్వామ్యానికి మచ్చగా పేర్కొన్నారు. ఈ ఘటనలపై వెంటనే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి రోడ్లపై ఉద్యమిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.